క్లుప్తంగా

బీజేపీ అభ్యర్థుల గెలుపునకు కృషిచేయాలి



మాట్లాడుతున్న ఎన్వీ సుభాష్

వేములవాడ: ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు ప్రతీ కార్యకర్త కృషి చేయాలని ఆపార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్ పిలుపునిచ్చారు. పట్టణంలోని భీమేశ్వర గార్డెన్‌లో సోమవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ఢిల్లీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన పార్టీ మంచి జోష్‌లో ఉందని, అదే ఉత్సాహంతో ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ అభ్యర్థులను గెలిపించుకోలన్నారు. పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందన్నారు. జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపునుకు పార్టీ శ్రేణులు కష్టపడాలన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు, ముఖ్యకార్యకర్తలు పాల్గొన్నారు.

వంట గదుల నిర్మాణాలు పూర్తిచేయాలి



మాట్లాడుతున్న కదారి శివ

వేములవాడఅర్బన్: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వంట గదులు లేనందున ఇబ్బంది తలెత్తుతుందని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు కదారి శివ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో వంట గదులు మంజూరు చేసినప్పటికీ నిర్మాణం చేయలేదన్నారు. ఇప్పటికైనా వంటగదుల నిర్మాణం చేయాలని కోరారు. ఇక్కడ సామల్ల భారత్, తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్సీ నామినేషన్‌కు తరలివెళ్లిన నాయకులు



ఎల్లారెడ్డిపేట: కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్‌రెడ్డి నామినేషన్ సోమవారం వేయగా మండల కాంగ్రెస్ నాయకులు మద్దతుగా తరలివెళ్లారు. ఇందిరా గాంధీ చౌరస్తా మీదుగా కలెక్టరేట్ వరకు నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. తరలివెళ్లిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, పార్టీ మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, నాయకులు నేవూరి వెంకట్‌రెడ్డి, ఎస్కే గౌస్, గుండాడి రాంరెడ్డి, బండారి బాల్‌రెడి, శ్రీనివాస్, రాజేందర్, మల్లారెడ్డి, తదితరులున్నారు.

'పది' ఇంటర్నల్ మార్కుల పరిశీలన



అనంతారం పాఠశాలలో ఇంటర్నల్ మార్కులు పరిశీలిస్తున్న ఉపాధ్యాయులు

ఇల్లంతకుంట: మండలంలోని దాచారం, అనంతగిరి, అనంతారం, జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల ఇంటర్నల్ మార్కులను సోమవారం ఉపాధ్యాయ బృందం పరిశీలించింది. పది ఇంటర్నల్ మార్కుల పరిశీలన కోసం మండలంలో రెండు బందాలను ఏర్పాటు చేసినట్లు మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈనెల 18వరకు రెండు టీంలు మండలంలోని ఉన్నత పాఠశాలలను సందర్శించి ఇంటర్నల్ మార్కులను పరిశీలిస్తారని తెలిపారు. మండలంలో పదో తరగతి చదువుతున్న ప్రైవేట్, ప్రభుత్వ విద్యార్థులు దాదాపు 434 మంది ఉన్నారన్నారు.

నూతన కార్యవర్గం



వీర్నపల్లి: బీజేపీ మండల శాఖ ప్రధాన కార్యదర్శిగా పిట్ల నాగరాజు,ఉపాధ్యక్షుడిగా మాడుగుల లింబాద్రిని సోమవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నియామకపత్రాలు అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ .. కార్యక్రమంలో బీజేపీ నాయకులు బండారి మహేశ్, బట్టు పీర్య, బానోత్ శ్రీనివాస్ నాయక్, లకావత్ రాజు, బోడ వెంకటేశ్, కంటం రవి, మామిల మోహన్, బానోత్ విష్ణు, భూక్య గజన్ లాల్, మనలా రంజినికాంత్, బానోత్ రాజు, అజ్మత్, తౌటు రాజు తదితరులు పాల్గొన్నారు.

దూరభారం.. అదనపు ఖర్చు

- మానేరు నుంచి ఇసుకకు పర్మిషన్ నో
- మండలంలో నిలిచిపోతున్న నిర్మాణాలు
- సిరిసిల్ల నుంచి తేవాలంటే దూరభారం, అధిక వ్యయం
- మండలంలోనే అనుమతులు ఇవ్వాలని విజ్ఞప్తి



సిరిసిల్ల నుంచి ట్రాక్టర్లలో ఇసుక తరలింపు

తంగళ్లపల్లి: మండలంలో ఇంటి నిర్మాణాలు చేపట్టిన వారు ఇసుక కోసం ఇక్కట్లు పడుతున్నారు. మానేరు నదీ తీరం హద్దుగా ఉన్న తంగళ్లపల్లిలో నిర్మాణాలు చేపట్టేందుకు ఇసుక కరువై ఇంటి యజమానులు, భవణ నిర్మాణ కార్మికులు అవస్థలు పడుతున్నారు. రెవెన్యూ శాఖ నుంచి తంగళ్లపల్లి మానేరు వాగులో ఉన్న ఇసుక రీచ్ నుంచి వేబిల్లులు జారీచేసి ఇసుకకు అనుమతులు ఇచ్చేవారు. కానీ ప్రస్తుతం మానేరులోని ఇసుక రీచ్ నీటితో నిండి ఉండడంతో కొన్ని నెలలుగా అనుమతులు ఇవ్వడం లేదు.

అదనంగా చెల్లింపు

తంగళ్లపల్లి ఇసుక రీచ్‌లో ఇసుక తీసేందుకు అనుకూలంగా లేకపోవడంతో ట్రాక్టర్లకు సిరిసిల్లలోని సాయినగర్ ఇసుక రీచ్‌లో తాత్కాలికంగా అనుమతులు ఇస్తున్నారు. మండలంలో ఇసుక లభ్యం అయినపుడు ఒక్కో ఇసుక ట్రాక్టర్ ట్రిప్పుకు రూ.1500 వరకు ఉండేది. కానీ ప్రస్తుతం దూరభారం అవుతుండడంతో అదనంగా చెల్లించాల్సి వస్తోంది. ప్రస్తుతం తంగళ్లపల్లిలో ఒక్కో ట్రాక్టర్ ఇసుక ట్రిప్పుకు రూ.3 వేల నుంచి రూ.4 వేల వరకు వెచ్చించాల్సి వస్తోందని నిర్మాణాలు చేపట్టినవారు వాపోతున్నారు.

అనుకూలంగా కొన్ని ప్రాంతాలు..

మండలవాసులకు ఇసుక అందించేందుకు మండెపల్లి, కస్బెకట్కూర్ గ్రామాల మానేరు వాగు అనుకూలంగా ఉంటుంది. ఈ రెండు ప్రాంతాల్లో అనువైన ఒకచోట ఇసుక రీచ్ ఏర్పాటుచేస్తే స్థానిక అవసరాలకు ఇసుక ఎప్పుడూ అందుబాటులో ఉండే అవకాశం ఉంది. దీంతోపాటు నిర్మాణాలు చేపట్టేవారికి ఖర్చు కూడా తగ్గుతుంది.

ట్రిప్పుకు 3వేలు అంటున్నారు



ఇంటి నిర్మాణం చేపట్టి ఇబ్బందులు పడాల్సి వస్తోంది. రూ.1500 ఉండే ట్రాక్టర్ ఇసుక ట్రిప్పు ఇప్పుడు రూ.3 వేలు అంటున్నారు. ఉన్న డబ్బులన్నీ ఇసుకకే అయితే ఇంక ఇళ్లు ఎట్లా కట్టాలి. స్థానికంగా ఇసుక దొరికేలా అధికారులు చూడాలి.

– చిలుకల రాజిరెడ్డి, వేణుగోపాల్‌పూర్

వినియోగదారులపై భారం



తంగళ్లపల్లిలో ఇసుక రీచ్ ఉన్నపుడు తక్కువ ధరకే ఇసుకను అందించే అవకాశం ఉండేది. సిరిసిల్ల నుంచి ఇస్తుండడంతో డీజిల్‌కే ఎక్కువ డబ్బులు వెచ్చించాల్సి వస్తుంది. ట్రాక్టర్ నడిపే వారికి లాభం లేదు. వినియోగదారులపై భారం పడుతోంది.

–నలువల పూర్ణచందర్, ట్రాక్టర్ ఓనర్, తంగళ్లపల్లి

నీరు తగ్గితే అనుమతులు



మండలకేంద్రంలోని మానేరు వాగు ఇసుక రీచ్‌లో నీరు ఉంది. ఇసుకను రవాణా చేసే అవకాశం లేదు. ప్రత్యామ్నాయంగా సిరిసిల్ల నుంచి అనుమతులు ఇస్తున్నారు. మానేరులో నీరు తగ్గితే ఇక్కడి ఇసుక రీచ్ ద్వారా అనుమతులు ఇస్తాం.

– జయంత్ కుమార్, తహసీల్దార్ (ఎఫ్ఏసీ)



ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని పలువార్డుల్లో జనవాసాల మధ్య చెత్త పేరుకుపోతోంది. చెత్త ట్రాక్టర్ తిరుగుతున్నా ఎక్కడి చెత్త అక్కడే కనిపిస్తుంది. దీంతో పేరుకుపోయిన చెత్తలో పందులు చేరి స్వైరవిహారం చేయడంతో వార్డుల్లోని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. చెత్తను తొలగించి పందుల బెడద లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి :
ప్రవీణ్‌కుమార్, ఈవో, ఎల్లారెడ్డిపేట: సెల్ 8074541033

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

మైనర్లకు వాహనాలిస్తే కేసులు



గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న రూరల్ సీఐ శ్రీనివాస్

వేములవాడరూరల్: మైనర్లకు వాహనాలిస్తే వారి కుటుంబ సభ్యులపై కేసు నమోదు చేస్తామని వేములవాడరూరల్ సీఐ శ్రీనివాస్ అన్నారు. మీ కోసం పోలీస్ కార్యక్రమంలో భాగంగా వేములవాడ రూరల్ మండలంలోని నూకలమర్రిలో సోమవారం రాత్రి గ్రామస్తులు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో గ్రామంలో ఎలాంటి గొడవలు జరగకుండా ప్రశాంతంగా నిర్వహించుకోవాలన్నారు. మద్యంతాగి వాహనాలు నడపవద్దన్నారు. యువతులపై తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వారికి ఫోన్ ఇవ్వవద్దన్నారు. కార్యక్రమంలో ఎస్సై మారుతి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడఅర్బన్: వేములవాడ మండలం కొడుముంజ గ్రామంలోని శ్రీ కృష్ణ కురుమ యాదవ సంఘం ఆధ్వర్యంలో బీరప్ప స్వామి ఆలయానికి వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సోమవారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు, గ్రామశాఖ అధ్యక్షుడు చిగుర్ల పర్శరాములు, బక్కయ్య, గుంటి పర్శయ్య, రాజు, ఎల్లయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పిల్లి కనుకయ్య, మాజీ సర్పంచ్ కదిరె రాజుకుమార్, ఎర్రం రాజు, కత్తి కనుకయ్య, విద్యాసాగర్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

ప్రతీ ఒక్కరు పౌష్టికాహారం తీసుకోవాలి



అవగాహన కల్పిస్తున్న ఎంఎల్‌హెచ్‌పీ అర్చన

రుద్రంగి: ప్రతీ ఒక్కరు పౌష్టికాహారం తీసుకొని సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని రుద్రంగి పల్లె దవాఖాన ఎంఎల్‌హెచ్‌పీ అర్చన అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని లింగంపేట పల్లెలో పల్లె దవాఖాన సిబ్బందితో కలిసి ఇంటింటా తిరుగుతూ బాలింతలు, గర్భిణులకు జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో ఏఎస్ఎంలు విజయ, లావణ్య, ఆశాలు సుజాత, రత్నమాల, రజిత, సుమలత, తదితరులు పాల్గొన్నారు.

కుష్ఠుపై విద్యార్థులకు అవగాహన



ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

కోనరావుపేట: మండలంలోని ధర్మారం ఉన్నత పాఠశాలలో సోమవారం కుష్ఠువ్యాధిపై అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డీపీఎంవో దేవూసింగ్ మాట్లాడుతూ కుష్ఠువ్యాధిని ప్రారంభదశలో గుర్తిస్తే వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చన్నారు. కోనరావుపేట ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో డాక్టర్ వేణుమాధవ్ ఆధ్వర్యంలో స్పర్శలేని మచ్చలున్న వారిని పరీక్షించి మందులు అందజేశారు. ఎంఈవో మురళీనాయక్, సీహెచ్‌వో కృష్ణమూర్తి, సూపర్‌వైజర్ రషీద్, ఎంఎల్‌హెచ్‌పీ చందు, ఉపాధ్యాయులు, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి



రోడ్డు పనులు పరిశీలిస్తున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్లగొల్లపల్లిలో సీసీరోడ్ల నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించి సకాలంలో పూర్తి చేయాలని కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మర్రి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. నిర్మాణ పనులను సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల్లో నాణ్యతా పాటించకుంటే చర్యలు తప్పవన్నారు. రెడ్డి సంఘం అధ్యక్షుడు గోగూరి శ్రీనివాస్‌రెడ్డి, దాసరి శ్రీనివాస్ ఉన్నారు.

'బ్రాహ్మణులపై దాడులు సిగ్గుచేటు'

ఎల్లారెడ్డిపేట: బ్రాహ్మణులపై దాడులు చేయడం సిగ్గుచేటు అని తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ రాష్ట్ర కార్యదర్శి బుగ్గ కృష్ణమూర్తి పేర్కొన్నారు. మండలకేంద్రంలో సోమవారం విలేకరులతో మాట్లాడారు. దాడులు చేస్తున్న వారికి దమ్ముంటే అన్యాక్రాంతమైన దేవాలయ భూములను కాపాడాలని సవాల్ విసిరారు. రంగరాజన్‌పై దాడిని ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు.

ముదిరాజ్‌లు ఐక్యత చాటాలి

గంభీరావుపేట(సిరిసిల్ల): ముదిరాజ్‌లు ఐక్యంగా ఉండి అనుకున్న లక్ష్యాన్ని సాధించుకోవాలని ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పర్శ హన్మండ్లు పేర్కొన్నారు. గంభీరావుపేటలో సోమవారం మండల ముదిరాజ్‌ల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పర్శ హన్మండ్లు మాట్లాడుతూ ముదిరాజ్‌లను బీసీ–డీ గ్రూప్ నుంచి 'ఏ' గ్రూప్‌లోకి మార్చే వరకు పోరాటం సాగిస్తామన్నారు. ముదిరాజ్‌లు రాజకీయంగా, ఆర్థికంగా ఎదుగాలన్నారు. ముప్పై ఏళ్లుగా మందకృష్ణమాదిగ అలుపులేని పోరాటం చేసి తన సామాజికవర్గాన్ని ఏకతాటిపైన ఉంచి అనుకున్న లక్ష్యాన్ని నెరవేర్చుకున్న విషయాన్ని గుర్తు చేశారు. రానున్న స్థానికసంస్థల ఎన్నికల్లో ముదిరాజ్‌లు ఐక్యతతో ప్రజాప్రతినిధులను గెలిపించుకోవాలని కోరారు. మండలాధ్యక్షుడు చాత్రబోయిన లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి పిట్ల బాబు, బీసీ స్టడీ సర్కిల్ జిల్లా డైరెక్టర్ వెంకటస్వామి, జిల్లా ఉపాధ్యక్షుడు శివంది దేవేందర్, కార్యదర్శి రమేశ్, నాయకులు ఆనందం, పిట్ల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఆర్ఎంపీకి గాయాలు

వేములవాడఅర్బన్: రోడ్డు ప్రమాదంలో ఆర్ఎంపీకి గాయాలయ్యాయి. స్థానికుల వివరాల ప్రకారం... మున్సిపల్ పరిధి నాంపల్లికి చెందిన ఆర్ఎంపీ డాక్టర్ వాసాల శ్రీనివాస్ వేములవాడ మూలవాగు బ్రిడ్జిమీదుగా నాంపల్లికి బైక్‌పై వెళ్తుండగా వెనుక నుంచి కారు ఢీకొంది. ప్రమాదంలో గాయపడిన శ్రీనివాస్‌ను చికిత్స నిమిత్తం వేములవాడలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.

క్రీడాకారుడికి సన్మానం



చందును సన్మానిస్తున్న కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు బొడ్డు నారాయణ, వాకర్స్

సిరిసిల్ల: రాష్ట్రస్థాయిలో రాణించిన కబడ్డీ క్రీడాకారుడిని సిరిసిల్ల కళాశాల మైదానంలో సోమవారం సన్మానించారు. సిరిసిల్లకు చెందిన పంతం చందు ఆదిలాబాద్ జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి సీనియర్ కబడ్డీ పోటీల్లో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించారు. కబడ్డీలో ప్రతిభ చూపిన చందును కబడ్డీ అసోసియేషన్ సిరిసిల్ల మండల అధ్యక్షుడు బొడ్డు నారాయణ శాలువాతో సత్కరించారు. ఇక్కడ వాకర్స్ జిందం రమేశ్, బూట్ల నవీన్, వొజ్జెల అగ్గిరాములు, అన్నల్‌దాస్ గణేశ్, కట్టికోల శివశంకర్, నర్సింహ పాల్గొన్నారు.

డిగ్రీ విద్యార్థులకు ఉద్యోగ నైపుణ్య శిక్షణ

గంభీరావుపేట: మండలకేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం టాస్క్ ఆధ్వర్యంలో ఉద్యోగ నైపుణ్య శిక్షణ తరగతులు నిర్వహించారు. మారుతున్న కాలానుగుణంగా పోటీ ప్రపంచాన్ని తట్టుకునే విధంగా ఉద్యోగ నైపుణ్య శిక్షణ దోహదపడుతుందని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయలక్ష్మీ అన్నారు. కార్యక్రమంలో విప్రో హెచ్‌ఆర్ రిక్రూటర్ ప్రవీణ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ ప్రభాకర్, టాస్క్ కో ఆర్డినేటర్ శ్రావణ్‌కుమార్,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బెల్ట్‌షాపులపై దాడులు

చందుర్తి: మండలంలోని ఎన్గల్, జోగాపూర్, రామరావుపల్లె గ్రామాల్లోని బెల్ట్‌షాపులపై సోమవారం సాయంత్రం పోలీసులు దాడులు నిర్వహించి, మద్యం స్వాధీనం చేసుకున్నట్లు చందుర్తి ఇన్‌చార్జి ఎస్‌హెచ్‌వో అశోక్‌కుమార్ తెలిపారు. ఎన్గల్ గ్రామానికి చెందిన కుసుంబ లింగయ్య వద్ద రూ.7,630 విలువైన మద్యం, జోగాపూర్‌లో రూ.3,850 విలువ గల మద్యం, రామరావుపల్లె గ్రామానికి చెందిన ముని రాములు వద్ద రూ.17,650 విలువైన మద్యాన్ని స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు ఎస్‌హెచ్‌వో అశోక్‌కుమార్ వివరించారు.

ఇంట్లో జారిపడి వ్యక్తికి తీవ్రగాయాలు

- చికిత్స పొందుతూ మృతి

కోనరావుపేట: ఇంట్లో జారిపడి ఓ వ్యక్తికి తీవ్రగాయాలుకాగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన వెలిశాల అంజయ్య (48) స్థానికంగా మంగలి పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అంజయ్య సోమవారం ఉదయం ఇంట్లో నీళ్ల పడుతూ జారికింద పడడంతో తలకు తీవ్రగాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కరీంనగర్‌లోని ఓ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్య సుకన్య, కుమారుడు శివ, కూతురు సహస్ర ఉన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

రేషన్ బియ్యం తరలిస్తున్న ఇద్దరి రిమాండ్

గంభీరావుపేట : మండలంలోని కొత్తపల్లిలో తక్కువ ధరకు ప్రభుత్వం సరఫరా చేసే పీడీఎస్ బియ్యం కొని ఎక్కువ ధరకు విక్రయించేందుకు తీసుకెళ్తున్న ఇద్దరిని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. కొత్తపల్లి, రాజుపేటకు చెందిన దిడ్డి స్వామి, మురికి శ్రీనివాస్‌ను రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు.

వాహనాల తనిఖీ

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్ల జూనియర్ కళాశాల సమీపంలో సోమవారం సాయంత్రం పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. వాహనపత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్‌లను పరిశీలించారు. సరైన పత్రాలు లేనివారికి జరిమానా విధించారు. డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు.

కులగణన సర్వే మళ్లీ చేపట్టాలి



వేములవాడ : మాట్లాడుతున్న పొలాస నరేందర్

వేములవాడ: ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వే పారదర్శకంగా, శాస్త్రీయంగా జరగలేదని, గతంలో ఉన్న బీసీ జనాభా 51 శాతం కంటే పెరగాల్సి ఉండగా ప్రస్తుత సర్వేలో 5 శాతం తగ్గించడం విడ్డూరంగా ఉందని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షుడు పొలాస నరేందర్ అన్నారు. పట్టణంలోని ఉత్తర తెలంగాణ జిల్లాలకు చెందిన బీసీ సాధికారిత సంఘం కార్యాలయంలో సోమవారం జరిగిన బీసీ నేతల సమావేశంలో ఆయన మాట్లాడారు. సర్వే పూర్తిగా అసమగ్రంగా ఉన్నందున మళ్లీ శాస్త్రీయంగా రీసర్వే చేయాలన్నారు.

జిల్లా బీసీ సాధికారిత సంఘం నిర్వహణ కమిటీ కన్వీనర్‌గా రామాగౌడ్

జిల్లాలో బీసీ సాధికారిత సంఘం నిర్వహణ కమిటీ జిల్లా కన్వీనర్‌గా తంగళ్లపల్లి మండలానికి చెందిన కందుకూరి రామాగౌడ్‌ను నియమించారు. జిల్లాలోనీ అన్ని బీసీ కులాలు, కమిటీలను సమన్వయపరుస్తూ కార్యక్రమాలు నిర్వహించేందుకు జిల్లాస్థాయిలో బీసీ సాధికారిత సంఘం పక్షాన సమన్వయ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

జిల్లా సమన్వయ కమిటీ

పొలాస నరేందర్ జిల్లా అధ్యక్షుడు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గాజుల బాలయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శిగా తీగల శేఖర్‌గౌడ్, జిల్లా మహిళా అధ్యక్షురాలిగా గుజ్జేరి తార, జిల్లా మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పడిగెల మానస, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శిగా మెరుగు జల, జిల్లా యువత అధ్యక్షుడిగా అంకారపు మహేశ్,జిల్లా యువత ప్రధాన కార్యదర్శిగా గుజ్జె శివరాం, పట్టణ అధ్యక్షుడిగా తూపుకారి సత్తయ్య, ఇల్లందుల వెంకటేశ్ పట్టణ ప్రధాన కార్యదర్శులతో పాటు వివిధ మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులను ఎన్నుకున్నారు.

తంగళ్లపల్లి: ప్రభుత్వం చేపట్టిన బీసీ కులగణన తప్పుల తడకగా ఉందని బీజేపీ ఓబీసీ మండల అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ అన్నారు. మండలకేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో 51 శాతం ఉన్న బీసీలు కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే 46 శాతంగా ఎలా మారారన్నారు. కోటి 85 లక్షల పైచిలుకు ఉన్న బీసీలు కోటి 64 లక్షలుగా చూపారని తెలిపారు. బీసీ కులగణనను వెనక్కి తీసుకుని శాస్త్రీయబద్ధంగా మళ్లీ సర్వే చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే బీసీ సంఘాలన్నీ ఏకమై పోరాటానికి దిగుతామన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి ఇటిక రాజు, పోకల శ్రీను, మధుసూదన్, మల్లేశం, పరశురాములు, సాయి, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ జాబితా విడుదల



బోయినపల్లి: ఓటర్ల జాబితా ప్రదర్శిస్తున్న ఎంపీడీవో జయశీల

తంగళ్లపల్లి: ప్రభుత్వ ఎన్నికల షెడ్యూల్ ప్రకారం త్వరలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో మండల ఓటర్ జాబితా విడుదల చేసినట్లు ఎంపీడీవో కె.లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలవ్యాప్తంగా 38,700 ఓటర్లు ఉన్నారని వారిలో 18,809 పురుషులు, 19,891 మహిళా ఓటర్లు ఉన్నట్లు పేర్కొన్నారు. ఓటరు జాబితాను కార్యాలయం ఆవరణలో ప్రదర్శనకు ఉంచినట్లు తెలిపారు. ఎంపీవో మీర్జా అఫ్జల్ బేగ్, సూపరింటిండెంట్ రమేశ్, సిబ్బంది ఉన్నారు.

బోయినపల్లి: మండల ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల ఎన్నికలకు సంబంధించి ఎంపీటీసీల వారీగా ముసాయిదా ఓటర్ల జాబితా సోమవారం ప్రచురించినట్లు అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఎలక్షన్ అథారిటీ, ఎంపీడీవో భీమా జయశీల తెలిపారు. మండలంలోని బోయినపల్లి, తడగొండ, అనంతపల్లి, కోరెం, స్తంభంపల్లి, విలాసాగర్, జగ్గారావుపల్లి, వదరవెల్లి. నర్సింగాపూర్, కొదురుపాక, మల్లాపూర్‌లు 11 మండల ప్రాదేశిక నియోజకవర్గాలు (ఎంపీటీసీ) స్థానాలుగా ఉన్నట్లు ఆమె పేర్కొన్నారు. కాగా మండలంలో ఓటర్ల సంఖ్య 31,020 ఉండగా, మండల జనాభా 38,571 ఉన్నట్లు ఎంపీడీవో పేర్కొన్నారు. మండలంలో 60 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎంపీవో శ్రీధర్, సూపరింటెండెంట్ ర వీందర్, జేఏ శ్రీనివాస్, వంశీకృష్ణ తదితరులు ఉన్నారు.

అధికలోడ్‌తో వెళ్తున్న వాహనాలు

- గుంతలమయంగా రోడ్డు



బోయినపల్లి: మండలంలోని దేశాయిపల్లి కల్వర్టు పరిసరాల్లో అర కిలోమీటర్ మేర రోడ్డు అధ్వానంగా తయారైంది. సుమారు ఇరవై ఏళ్ల క్రితం కల్వర్టు నిర్మించినపుడు కల్వర్టు చివర్లలో అర కిలోమీటర్ మేర బీటీకి బదులు సీసీరోడ్డు వేశారు. సీసీమొత్తం లేచి పోయి మట్టి రహదారిలా మారింది. ఈ రహదారి గుండా నిత్యం గంగాధర నుంచి బోయినపల్లి, కొదురుపాక గ్రామాల మీదుగా బావుపేట వరకు గ్రానైట్ లారీలు వెళ్తాయి. రోజూ అధిక లోడ్‌తో గ్రానైట్ బండలారీలు పదుల సంఖ్యలో కల్వర్టు పరిసరాల్లోని రోడ్డు మీదుగా వెళ్తుండటంతో రోడ్డంతా గుంతలమయమైంది. రోడ్డు మరమ్మతులు చేపట్టాలని రెండు నెలల క్రితం దేశాయిపల్లి వాసులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు విజ్ఞప్తి చేశారు. స్పందించిన ఎమ్మెల్యే ఆర్అండ్‌బీ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఆర్అండ్‌బీ అధికారులు మొరం పోసి రోడ్డు చదును చేశారు. అయితే రోడ్డు మీదుగా గ్రానైట్ బండ లారీలు, అధిక లోడ్‌తో గ్రానైట్ కటింగ్ స్లాబ్ లారీల వెళ్తుండటంతో మళ్లీ గుంతలమయంగా మారింది. రోడ్డుపై ఏర్పడ్డ భారీ గుంతల్లో వాహనదారులు పలుసార్లు ప్రమాదాల బారినపడ్డారు. అధిక లోడ్ వాహనాలపై దృష్టిసారించి, బీటీతో డబుల్ రోడ్డు వేయాలని ప్రజలు కోరుతున్నారు.

బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలి

బోయినపల్లి: మండలకేంద్రం నుంచి వేములవాడ వెళ్లే దారిలో స్తంభంపల్లి వద్ద అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని సీపీఎం మండల కన్వీనర్ గురజాల శ్రీధర్ పేర్కొన్నారు. సోమవారం ఆయన మాట్లాడారు.